కార్యావర్తనలు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయము, నెల్లూరు

ప్రస్తుతము : : మువ్వా రామలింగం

ఆర్.సి.నె.Spl./ ఏ3/2017 తేది.10.02.2017

విషయము:-విద్యాశాఖ – సూళ్ళూరుపేట మండలములోని శ్రీహరికోట రాకెట్ కేంద్రము నుండి 104 ఉపగ్రహములతో కూడిన రాకెట్‌ను తేది.15.02.2017 న అంతరిక్షములోనికి పంపుట – విద్యార్థులకు ప్రేరణ కలిగించుట – గురించి.

సూచిక :- శ్రీయుత జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్, సర్వశిక్షా అభియాన్, శ్రీ పొట్టి శ్రీరాముల జిల్లా వారి మౌఖిక ఆదేశముల ననుసరించి.

******

**ఉత్తర్వులు :**

తేది.15.02.2017 న శ్రీ హరికోట అంతరిక్ష కేంద్రము నుండి ప్రతిష్టాత్మకముగా వివిధ దేశములకు సంబంధించిన 104 ఉపగ్రహములను అంతరిక్షములోకి ప్రయోగిస్తున్నారు. ఈ సందర్భముగా జిలాల లోని అన్ని పాఠశాలల విద్యార్థులకు ప్రేరణ కలిగించే నిమిత్తము శ్రీ యుత జిల్లా కలెక్టర్ వారి ఆదేశముల మేరకు 3 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించవలసినదిగా ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులను, సైన్సు ఉపాధ్యాలు మరియు ఇతర ఉపాధ్యాయులను కోరడమైనది.

**కార్యక్రమముల నిర్వహణ**

- ❖ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు, జూనియర్ మరియు డిగ్రీ కాలేజీలు, డి.ఎడ్., మరియు బి.ఎడ్., కాలేజిలు, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ తదితర వృత్తి విద్యాకోర్సులకు సంబంధించిన కాలేజీల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక సమాజం ను పాల్గొనునట్లు చేయుట.
- ❖ కార్యక్రమ నిర్వహణ అవగాహన మరియు ప్రేరణ కొరకు జిల్లాలోని సైన్సు ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు ప్రిన్సిపాల్స్‌కు టెలికాన్ఫరెన్సు నిర్వహించుట. (09.02.2017)
- ❖ ఈ కార్యక్రమాన్ని జిల్లాలో మూడు రోజుల పాటు నిర్వహించుటకు ప్రతిపాదించడమైనది.

**మొదటి దినము (తేది.13.02.2017) సోమవారము**

- ❖ జిల్లాలోని అన్ని స్థాయిల లో విద్యార్థులకు అంతరిక్ష ము, పరిశోధన, భారత దేశం నిర్వహిస్తున్న ప్రయోగాలు, కృత్రిమ ఉపగ్రహాలు, వాటి వలన మానవాళికి కలుగుచున్న ఉపయోగాలు, భారత అంతరిక్ష శాస్త్రవేత్తల కృషిమొదలగు విషయాలపై అవగాహన కల్పించి ఈ క్రింది రకమైన పోటీలు నిర్వహించుట.
- ❖ వ్యాస రచన, వక్తృత్వము, క్విజ్, డ్రాయింగ్ తదితర పోటీలు.

**రెండవ దినము (తేది.14.02.2017) మంగళవారము**

- ❖ ర్యాలీలు నిర్వహించుట
- ❖ సెమినార్‌లు, డిబేట్‌లు నిర్వహించుట

- ❖ భారత అంతరిక్ష విషయాల విజయాలపై కరపత్రములు ముద్రించి పంపిణీ చేయుట
- ❖ అంతరిక్ష విషయాలకు సంబంధించి ఎగ్జిబిషన్ / షో ఏర్పాటు చేయుట.
- ❖ అంతరిక్ష ప్రయోగాలకు సంబంధించి ముందుగా సేకరించబడిన వివిధ విడియో క్లిప్స్ ప్రదర్శించుట.
- ❖ 104 కృత్రిమ ఉపగ్రహాలు ప్రయోగిస్తున్న సందర్భముగా జిల్లాలోని వివిధ ప్రాంతములలో విద్యా సంస్థల ద్వార 104 హైడ్రోజన్ బెలూన్స్ ఎగురవేసి విస్తృత ప్రచారము కల్పించుట
- ❖ సాయంత్రం 6.00 గంటల తరువాత **Sky Lanterns** ఎగురవేయుట ద్వార స్థానిక ప్రజలలో రాకెట్‌లాంచింగ్ విషయమై ఆసక్తి కల్పించుట.
- ❖ సూళ్ళూరుపేట నుండి శ్రీహరికోట వరకు విద్యార్థులను కలుపుకొని బారీ సైకిల్ ర్యాలీ నిర్వహించి సంఘీభావాన్ని తెలియజేయాలి.

**ఉపగ్రహ ప్రయోగ దినము (తేది.15.02.2017) బుధవారము**

- ❖ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు రాకెట్ లాంచింగ్ సమయానికి ముందుగా అనగా ఉదయం 8.00 గంటలకు పాఠశాలకు హాజరుకావాలి.
- ❖ అన్ని విద్యా సంస్థలలో జాతీయ జెండా ఎగురవేయాలి.
- ❖ అన్ని విద్యా సంస్థలలో ముందుగా టెలివిజన్‌లు సిద్ధంచేసుకొని ఉపగ్రహ ప్రయోగ దినమున లాంచింగ్ లైవ్ కార్యక్రమాన్ని టి.విలు మరియు డిజిటల్ తరగతి గదులలో వీక్షించాలి. ఈ కార్యక్రమానికి స్థానిక యువతవిద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలి.
- ❖ ఉపగ్రహ ప్రయోగ అనంతరము విజయోత్సవ సంబరాలు నిర్వహించాలి.
- ❖ అంతరిక్ష భవిష్యత్ ప్రయోగాల గురించి చర్చించాలి.
- ❖ భారత అంతరిక్ష 54 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలోని వివిధ విషయాల గురించి, శాస్త్రవేత్తల కృషి విద్యార్థులకు అవగాహన పరచాలి.

జిల్లా విద్యాశాఖాధికారి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

కు

అందరు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తగు చర్య నిమిత్తము

అందరు మండల విద్యాశాఖాధికారులకు తగు చర్య నిమిత్తము

ఉప విద్యాశాఖాధికారులకు తగు చర్య నిమిత్తము

అందరు మిన్సిపల్ కమీషనర్‌లకు తగు సమాచార నిమిత్తము

జిల్లా ప్రాజెక్టు అధికారి వారికి తగు సమాచార నిమిత్తము

ముఖ్య కార్యానిర్వహణాధికారులకు జిల్లా ప్రజా పరిషత్ నెల్లూరు వారికి తగు సమాచార నిమిత్తము.

జిల్లా కలెక్ట మరియు ఛైర్మన్, సర్వశిక్షా అభియాన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారికి తగు సమాచార నిమిత్తము సమర్పితము.